PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
For more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 332 బుధవారం, జూన్ 24 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

## మెట్రోపై కేంద్రమంత్రులతో
# చర్చలు ఫలప్రదం

- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం
- మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ కన్సల్టెంట్‌గా ఎస్‌బీఐ క్యాప్స్
- కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ



**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- 1 వాల్యుయేషన్, ఫేజ్-1 స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, మెట్రో ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్రమంత్రులు, సీఎం ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్‌ను ఎంపిక చేశారు. కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్? కార్యాచరణ : మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2విస్తరణ, ఇతర అంశాలపై ఎస్బీఐ క్యాప్స్ సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఆ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టనుంది. కన్సల్టెంట్ అధ్య యనం సమయంలో సమన్వ యానికి ప్రతినిధులుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉండా లని సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు ఇద్దరు సమ న్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ వేగంగా సాగేందుకు కృషి చేస్తారు.మెట్రో ఫేజ్-2 విస్తరణపై చర్చ : హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఓ స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు సమావేశమయ్యారు. తొలుత సోమవారం సాయంత్రం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు.

## కొత్త పథకానికి పేరు
# సూచించండి



**హైదరాబాద్:** నగరంలో క్యూర్ (ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం) పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ కొత్త పథకానికి పేరు సూచించాలంటూ బోర్డు కోరుతోంది. మంచి పేరు సూచించిన వారికి రూ.1 లక్ష బహుమతి అందజేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి ప్రజల నుంచే పేరు తీసుకోవాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ నెల 28 వరకూ సోషల్ మీడియా వేదికగా పోటీ నిర్వహించనున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ఆసక్తి ఉన్న వారు లక్ష ఇళ్ల పథకానికి మంచి పేరు సూచించి బహుమతిని సొంతం చేసుకోండి మరి.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో లక్ష ఇళ్ల ప్రాజెక్ట్..క్యూర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫ్లాట్ల నిర్మాణం జరుగుతోంది. ఇళ్ల కేటాయింపును లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో పూర్తి మార్గదర్శకాలను కూడా సూచించనున్నారు. ఇందులో ప్రజలను భాగస్వాములుగా చేసేందుకు హౌసింగ్ బోర్డు.. ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై
# మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్, జూన్ 23:** గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. (మంగళవారం) జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్ డీఓలు, డీపీఓలతో మం త్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షే మ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెట ీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్ డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు.ప్రధానమంత్రి కృషి సించా యీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెం పుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

## ఉద్యోగులకు తెలంగాణ
## సర్కార్ గుడ్‌న్యూస్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది.ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఈ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే
# ఆరోపణలు




**న్యూ ఢిల్లీ :**పాకిస్థాన్ జల భద్రతకు ముప్పు వాటిల్లితే భారత్?పై యుద్ధానికి దిగుతామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. పాకిస్థాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. అలాగే, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జరుగుతున్న ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను కూడా భారత్? తోసిపుచ్చింది. పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. దశాబ్దాలుగా అక్కడి ప్రజలను ఆర్థికంగా పాకిస్థాన్ దోపిడీ చేయడంతో పాటు, పరిపాలనాపరమైన అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని జైస్వాల్? పేర్కొన్నారు. నిరసనలను అణచివేసేందుకు నిరాయుధులైన పౌరులపై ఆయుధాలను ప్రయోగించడం, తీవ్రమైన పోలీసు దౌర్జన్యాలకు పాల్పడటం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాక్ రక్షణ మంత్రి ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అంతర్గత వైఫల్యాల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నమేనని రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు.మరోవైపు, పాకిస్థాన్ ప్రభుత్వం అక్కడి ప్రజలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేయడం వంటి చర్యలను తీవ్రంగా విమర్శించింది. అయితే, ఈ చర్యల కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ ఆరోపించారు.

## మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో
# కేసీఆర్ రావాల్సిందే



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ఎజెండా ఎప్పుడు ఒక్కటే ఉంటది. మెట్రో భూముల ఆయన ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కాం మాత్రం పక్కా ఉంటది. ఆయన కన్నంతా మెట్రో భూముల మీద పడ్డదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. లంకె బిందెల కోసం తిరుగుతా ఉన్నడు. మెట్రో దగ్గర 280 ఎకరాల విలువైన భూములున్నాయి. సుమారు రూ.30 వేల కోట్ల విలువ చేసే భూములు. ఆయన అన్నదమ్ములకో, బావమరిదులతో, అల్లుడికో కట్టబెట్టేందుకే ఆ 280 ఎకరాల విలువైన భూములపై కన్నేసిండు కాబట్టే ఇవాళ ఆ మెట్రోను స్వాధీనం చేసుకుని.. 14 వేల కోట్ల భారం ప్రజల మీద రుద్ది ఆ భూములను అమ్ముకొని తనకు కావాల్సిన వాళ్లకు కట్టబెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నడని మండిపడ్డారు. చూడండి రాబోయే రోజుల్లో ఎవరికి అమ్ముతాడు.. ఎవరు కొంటారు. ఎట్లా అమ్ముతాడో చూస్తారన్నారు కేటీఆర్.కేసీఆర్ ప్రభుత్వం బ్రహ్మాండంగా 72 కిలోమీటర్ల మెట్రో కట్టింది.మరి ఆ ట్రాఫిక్ సమస్య ఉండొద్దని చెప్పి 2023 జూన్-జులై ప్రాం తంలో టెండర్ పూర్తి చేసి మొత్తం మెట్రో రెడీగా కొబ్బరికాయలుకొట్టి మొదలుపెట్టినం. సీఎం రేవంత్ రెడ్డి రాగానే తీసుకున్న తుగ్లక్ నిర్ణయం ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేస్తున్నవ్ అంటే చెప్పడని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## కుల రాజకీయాలను
# తిప్పికొట్టాలి



**అమరావతి:** కేబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌ను వైసీపీ వెనకేసుకొస్తూ రాజకీయం చేస్తోందన్నా రు. వైసీపీ నేతలు కుల మీటింగ్‌లు పెడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రల్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కర్నూలులో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ప్రస్తావిం చిన సీఎం, గ్రామస్థులే బహిష్కరించిన వ్యక్తులకు వైసీపీ మద్దతుగా నిలవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అనవసర వివాదాల్లోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి సంద ర్భాల్లో కూటమి ఐక్యతను చాటే విధంగా మంత్రులంతా స్పందించాలని సూచించారు.ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి మంత్రి అన్ని శాఖలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సీఎం కీలక ప్రకటనలు చేశారు. జొన్నగిరి గ్రామాన్ని 'స్వర్ణ గ్రామం'గా నామకరణం చేయాలని ప్రతిపాదించారు. అలాగే జూలై 3న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పేదల ఇళ్లు కూలిస్తే
# ఊరుకోం



**ఖమ్మం జిల్లా, జూన్ 23 :** సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. (మంగళవారం) ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాకుంటే ఊరుకోమని చెప్పామని అన్నా రు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారి కి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు.ఖమ్మంలో పేదల ఇళ్లు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# క్రమశిక్షణకు నిదర్శనం త్రివేణి సంస్థలు

## - ఘనంగా 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (విశాల జ్యోతి):** క్రమశిక్షణకు నిదర్శనం త్రివేణి సంస్థలని రిటైర్డ్ లెక్చరర్ గొల్లపూడి ప్రకాష్ రావు అన్నారు. త్రివేణి పాఠశాలలో 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం గంగా క్యాంపస్ లో అత్యంత వైభవంగా నిర్వహించారు. 33 సంవత్సరాలు విజయవంతమైన విద్యా ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ సాగాయి.అనంతరం 33 వసంతాల సంచికను ఆవిష్కరించి సభలోని అతిథులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు రిటైర్డ్ డిగ్రీ కాలేజి జేకేసి కాలేజ్ లెక్చరర్ గొల్లపూడి ప్రకాశరావు పాల్గొని మాట్లాడారు. త్రివేణి సంస్థల ప్రస్థానాన్ని కవిత రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. త్రివేణి సంస్థలు మానవత్వం క్రమశిక్షణ విలువలు అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తున్నాయని అలాంటి గొప్ప లక్షణాలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. త్రివేణి సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లడుతూ విద్యార్థులు ప్రతి విద్యార్థులతో ప్రేమాభిమానాలు స్నేహభావంతో మెలగాలని ఉపాధ్యాయుల పట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత సమాజం పట్ల బాధ్యతతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని




సూచించారు. డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల్యం యవ్వనం దశలో వ్యక్తి జీవితంలో చోటుచేసుకునే మార్పులు బాధ్యతలు అవకాశాలు సవాళ్ల గురించి వివరించారు. ప్రతి దశలో మంచి విలువలు క్రమశిక్షణ లక్ష్యసాధనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు గీతాలు ప్రసంగాలు కవితా పఠనం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, సీ.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొని త్రివేణి కుటుంబ సభ్యులకు ఆవిర్భావ దినోత్స శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్న త్రివేణి స్కూల్స్ మరెన్నో విజయాలను అందుకోవాలని అందరూ అభిలషించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



**తొర్రూరు, విశాలజ్యోతి:** ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈరోజు ఏబీవీపి తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా ఈరోజు తొర్రూరు లో ఏబీవీపి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ మనోజ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, యూనిఫాంలు, బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, నాణ్యమైన భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలలో బుక్స్,డ్రెస్,షూస్ పేరుతో విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి అని వెంటనే ప్రభుత్వం పూర్తిగా నియంత్రణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. రాజు, ఎం.సాయి, కె.ప్రశాంత్, వి.హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ముందుకు రావాలి

## - హలో ఉపసర్పంచ్
## -- చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, విశాలజ్యోతి:** ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగిస్తారనే ప్రచారాన్ని ప్రభుత్వం వెంటనే ఖండించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపసర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం మంజూరు చేయాలని, గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల పేర్లను కూడా తప్పనిసరిగా పొందుపరచాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు, గౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జనగామ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు భారీ సంఖ్యలో




తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర శంకర్ నాయక్, దేవరుప్పుల మండల అధ్యక్షులు జోగు అనిల్, బచ్చన్నపేట మండల అధ్యక్షులు తాడెం నరేందర్, జిల్లా కోశాధికారి మేడబోయిన నవీన్, గంగాపురం ఉపసర్పంచ్ కుమారస్వామి, మరిగడి బాల్నే వెంకట్‌రాజ్, పెద్దతండా ఉపసర్పంచ్ గుగులోతు రాజు, చిలువేరు మహేందర్, లక్ష్మీనారాయణ, మామిడాల ప్రభాకర్, చల్లా కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్రాష్ట్ర పశువుల దొంగల ముఠా అరెస్ట్




**ఆదిలాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** మత్తు ఇంజక్షన్లు ఇచ్చి పశువులను అపహరించి మహారాష్ట్ర వధశాలలకు తరలిస్తున్న అంతర్రాష్ట్ర ఘరానా ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో మొహమ్మద్ షాహిద్ హబీబ్ ఖాద్రి, ఆలం షేక్ అనీష్, ఫర్మాన్ సబీర్ షేక్, షేక్ తబాస్ షకీల్, వసీం ఖురేషీలను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న నిందితులు రహీమ్, మొండ్ ముర్తుజా ఏ అల్తాఫ్, అజీమ్ రౌఫ్ గాజీ ఏ అజ్జు, నబీ బిల్డర్, తౌకీర్, పాపు తాండా, బాబు ఏ సయ్యద్ సమీర్, ఖయ్యూమ్ బటారియాల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి ఒక కారు, 5 సెల్ ఫోన్లు, నకిలీ నంబర్ ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న పరారీ లో ఉన్న ముఠా సభ్యులపై ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి.

# మహిళలు నైపుణ్య శిక్షణతో ఆర్థిక ప్రగతి సాధించవచ్చు

## - ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** వరంగల్ మండి బజార్ లో మంగళవారం రోజున డాక్టర్ పర్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ పర్లీస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జన్ను అహరోను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళలకు అవకాశాలు కల్పించినట్లయితే వారి ప్రగతి సాధిస్తారని అనే ఉద్దేశంతో మహిళా సంఘాలకు రేషన్ షాపులు ,బస్సు రవాణా ,పెట్రోల్ బంకులు, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఇటువంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో మహిళలకు



కూడా ఆర్థిక అవకాశాలు ఎంతగానో లభిస్తాయని కావున మహిళలు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పథకాల అనుగుణంగా తగిన ప్రోత్సాహకాలను కూడా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరము, ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ సహాయ, దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.టి.భరత్ కుమార్, కో ఆర్డినేటర్ లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ , పర్లి ఫౌండేషన్ నిర్వాహకులు జన్ను క్రా ంతి ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ ఓ. రమే ష్, ఎస్సై సుధాకర్ ,ఎం.జీ.ఎం బ్లడ్ డొనేషన్ క్యాంపు వైద్య సిబ్బ ంది సుమారు 100 మంది నిరుపేద మహిళలు పాల్గొనడం జరిగింది.

# కమిషనరేట్ లో కొనసాగుతున్న పోలీస్ డ్యూటీ మీట్



**వరంగల్ విశాలజ్యోతి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోమవారం ప్రారంభమైన పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు కూడా ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు జరగనున్నాయి. నిన్న అదనపు డీసీపీ బాలస్వామి ప్రారంభించిన పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో అధికారులు, సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.

# బహుజన వర్గాల రాజకీయ సాధికారత కోసం భువనగిరి సభను విజయవంతం చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు ఆహ్వాన పత్రిక అందజేత
## - పాల్గొన్న పటేల్ వనజక్క

**హనుమకొండ, విశాలజ్యోతి:** భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జులై 05న నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభకు సంబంధించి పార్టీ నాయకులు వరంగల్ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గారిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యాధికార సమరభేరి సభ లక్ష్యాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికార సాధన కోసం జరుగుతున్న ఉద్యమం గురించి వివరించారు. తెలంగాణలో బహుజన వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పటేల్ వనజక్క మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ హక్కుల సాధన కోసం తెలంగాణ



రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. జులై 05న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభ బహుజన వర్గాల ఐక్యతకు, రాజకీయ చైతన్యానికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యం సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలు భువనగిరి సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాలిని లక్ష్మి, జిల్లా జనరల్ సెక్రటరీ గడ్డం మాధవి, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, పిట్టల రజిత, హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ, గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కార్యదర్శి శిఖరం అనిల్, యూత్ అధ్యక్షుడు భరద్వాజ్, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ పుట్ట రాజు, గోవిందుల జనార్ధన్, పుట్ట జోసెఫ్, 19వ డివిజన్ అధ్యక్షుడు జరిగే జశ్వంత్, వరంగల్ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గరిగే సుమతి, అర్కటి శ్రీనిధి పాల్గొన్నారు.

# మానుకోట టూ ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు కొత్త బస్సు సౌకర్యం

**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** ప్రజలకు హైదరాబాద్ చేరుకోవడంలో మరింత సౌలభ్యం కల్పించే ఉద్దేశంతో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రత్యేక చొరవతో మహబూబాబాద్ నుంచి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు కొత్త బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ బస్సు సేవ ప్రారంభంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు మరియు హైదరాబాద్‌కు




నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది.ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, జిల్లా మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే జిల్లా డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

PRGI No: TGBIL/25/A0946

## పరిశుభ్రత లోపాలు.. రెస్టారెంట్లకు ఫుడ్ సేఫ్టీ శాఖ నోటీసులు



**హైదరాబాద్, జూన్ 23 :** హైదరాబాద్‌లో ఆహార భద్రతా శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో పలువురు రెస్టారెంట్లలో పరిశుభ్రత లోపాలు, నాసిరకం ఆహార పదార్థాల వినియోగం బయటపడింది. దీంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా పాడైపోయిన కూరగాయలు, బూజు పట్టిన కాలీఫ్లవర్, పాత ఆహార పదార్థాలు, వంటశాలల్లో చెత్త పేరుకుపోవడం, ఈగలు, బొద్దింకలు ఉండటం గుర్తించారు. అలాగే ఆహార పదార్థాలపై సరైన లేబుళ్లు లేకపోవడం, వంట నూనెను పదేపదే వినియోగించడం వంటి నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. అధికారులు పాడైన పదార్థాలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని రెస్టారెంట్లకు మెరుగుదల నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట గడువులో లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# రైతులకు సన్న వరి విత్తనాల పంపిణి

**- రైతులకు ప్రభుత్వ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది..**

**- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా, విశాలజ్యోతి:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో వానకాలం సీజన్ సందర్భంగా విత్తన మేళా మరియు రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కార్యక్రమాన్ని ప్రారంభించి సబ్సిడీపై రైతులకు విత్తనాలు పంపిణి చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తామని భరోసా ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, క్వింటాల్ సన్న వడ్లకు ?500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ?1,750 కోట్ల బోనస్ నిధులు కేటాయించగా, ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే ?88 కోట్ల 40 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే సుల్తానాబాద్ మండలానికి ?16 కోట్ల 12 లక్షలు, కాట్నపల్లి గ్రామానికి ?62.91 లక్షలు, నర్సయ్యపల్లికి ?25.75 లక్షలు, బొంతకుంటపల్లి రైతులకు ?33.15 లక్షల బోనస్ అందిందని వివరించారు. వ్యవసాయ నిపుణుల సబ్ కమిటీ సూచించిన సాంబ మసూరి (ద్రూ), తెలంగాణ సోన, హెచ్ఎంటి (ఎమీ) సోన, జై శ్రీరామ్, కూనారం సన్నలు (1638), వరంగల్ 4444 (సిద్ది), ఖచీవీ 7715 అనే ఏడు రకాల సన్న వడ్లను మాత్రమే రైతులు సాగు చేయాలని, వీటికి ప్రభుత్వం పూర్తి బోనస్ అందిస్తుందని స్పష్టం చేశారు. అలాగే రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ ఎరువులను వాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ అధికారులు మరియు సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరియు వార్డు సభ్యులు మరియు రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్



**న్యూఢిల్లీ, జూన్ 23**

తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు రాజేంద్రప్రసాద్, మురళి మోహన్ లకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. రాష్ట్రపతి భవనంలో జరిగిన సివిల్ ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతిచేతుల మీదుగా వారు పురస్కారాలనుస్వీకరించారు. తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన రాజేంద్రప్రసాద్ తన హాస్య నటనతో ప్రత్యేక గుర్తింపు పొందగా, నటుడు, నిర్మాత, మాజీ ఎంపీ అయిన మురళీమోహన్ సినీరంగం, సామాజిక సేవలో చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు, అభిమానులు, రాజకీయ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

# విశిష్ట ఫలితాలు సాధించిన ములుగు జిల్లా

**- ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో ప్రజలకు చేరువైన ప్రభుత్వ పరిపాలన.**

**- వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో రాష్టానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా.**

**- జిల్లా యంత్రాంగాన్ని అభినందించినలు**

**- ప్రజాపాలన ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ గారు.**




**ములుగు జిల్లా, విశాలజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన – – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గత 99 రోజుల కాలంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన పురోగతి, శాఖల వారీ విజయాలు, అమలు చేసిన వినూత్న కార్యక్రమాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ గారు , జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారితో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో గత 99 రోజులలో చేపట్టిన కార్యక్రమాల అమలును శాఖల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటికే సాధించిన లక్ష్యాలతో పాటు ఇంకా పూర్తికాని అంశాలను గుర్తించి, వాటి పూర్తి కోసం సంబంధిత అధికారులు సమిష్టిగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ అమలు చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరిందని తెలిపారు.

## రెండు చోట్ల ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే నోటీసులు జారీ! - అధికారుల వార్నింగ్



**.హైదరాబాద్:** ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)లో వేర్వేరు రాష్ట్రాల్లో 2 ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే భవిష్యత్తులో ఆ ఓటర్లకు ఇబ్బందులు తప్పవని కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టం 31 ప్రకారం జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని వెల్లడిస్తోంది. రెండోసారి నమోదు చేసుకోవద్దు : తెలంగాణలో ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరాదికి చెందిన ప్రజలు ఉద్యోగం, వ్యాపార నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడ్డప్పటికీ, సొంత ప్రాంతాలతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఎంతో మందికి సొంత ప్రాంతాల్లో కూడా ఓటు హక్కు ఉంది. ఎస్ఐఆర్ ప్రక్రియ దశలవారీగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లోని వారు ఎన్యూమరేషన్ పత్రాలు అందించి అక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో జూన్? 25 నుంచి ప్రారంభమవుతుంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీలో సర్వే 30వ తేదీ నుంచి మొదలవుతుంది. అయితే వేరే రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పూర్తి చేసినవారు తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణలో పూర్తి చేసినవారు వేరే రాష్ట్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో రెండోసారి నమోదు చేసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. విచారణ చేశాక చర్యలు తీసుకుంటాం : తెలంగాణలో ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' ద్వారా అధికారులు గుర్తిస్తున్నారు. కానీ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ప్రస్తుతానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ లేదు. దీంతో ఈసీఐ వేరు వేరు రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ఏఐ సాంకేతికతతో కేంద్రీకృత వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది. సర్వే ప్రక్రియ పూర్తైన తర్వాత కేంద్రం తీసుకొచ్చే ఈ సాంకేతికతతో 2 ఓట్లు ఉన్నవారిని గుర్తించి, ఈఆర్వోలు విచారణ చేశాక చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలి : తెలుగు రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదైన ఎంతోమంది 2 రాష్ట్రాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. వీటిని కొనసాగించడానికి, తమ ఆస్తుల రక్షణకు తెలుగు రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను నింపాలని ఆలోచిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని శివారు జిల్లాలకు చెందిన వారు ఉమ్మడి వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఓటర్లుగా ఉన్నారు. మహారాష్ట్రకు చెందిన పలువురి పేర్లు ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉన్నాయి. తెలంగాణ ఓటర్లు కూడా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో జీవనం సాగిస్తున్నారు. వలస కార్మికులది కూడా ఇదే పరిస్థితి. ఇలాంటి వారు చిక్కుల్లో పడకుండా ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎవరి ఓటు తొలగించం : ఎస్ఐఆర్ సర్వేపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ ప్రధాన ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య తెలిపారు. బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ పత్రం మీద మీకు తెలిసినంత వరకు సమాచారం ఇచ్చి సంతకం పెడితే చాలని, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో మీ పేరు ఉంటుందని అన్నారు. ఆ పత్రంలో ఏమైనా సందేహాలు ఉంటేనే ఈఆర్వో నుంచి నోటీసులు వస్తాయని, అప్పుడు ధ్రువపత్రాలు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు తుది జాబితాలో ఉంటుందని స్పష్టం చేశారు. వివరణ తీసుకోకుండా ఎవరి ఓటు తొలగించమని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్‌పై జర్నలిస్టులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ జరిగినా, జరగకపోయిన ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు ఉంటాయని చెన్నయ్య స్పష్టం చేశారు. సర్వే అనంతరం బీఎల్‌వోల వారీగా ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చిన వారి పేర్లు, ఇవ్వని వారి పేర్లు కూడా ప్రచురిస్తామని తెలిపారు. ఈసీఐనెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఓటరు సందేహాలు దాదాపుగా పరిష్కారం అవుతాయని వెల్లడించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం అందజేస్తుంది

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్.**




**మహబూబాబాద్, విశాలజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుమ్మడూరు రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 23 జూన్ నుండి 30 జూన్ వరకు వారం రోజుల పాటు రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కార్యక్రమం రైతు వేదికలలో విత్తన మేళా రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడొద్దని ముందు చూపుతో ఆలోచనలు చేస్తున్నారని రైతులు కూడా నానో యూరియా వాడాలని నకిలీ విత్తనాలు కొనకుండా రైతు వేదికలలో అలాగే ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు కొనాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం అందజేస్తుందని బయట ప్రాంతాలలో విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని అలాగే పంట పండించిన తరువాత భూమిలో ఉన్న వరి కొయ్యలు ఇతర పంటల కొయ్యలను కాల్చడం వలన భూమిలో ఉన్న పంట దిగుబడి చేసే సారం దెబ్బతింటుందని అలా ఎవరు కూడా చేయొద్దని అన్నారు. అలాగే మన మహబూబాబాద్ జిల్లాకు కావాల్సిన యూరియా కూడా ప్రభుత్వం తరపున సకాలంలో రైతులకు అందజేయడం జరుగుతుందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్, వార్డు కౌన్సిలర్లు బొల్లు రాజు, దూపాటి స్పందన వినయ్, అంబాల శివకుమార్, చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, నీరుటి హైమ లక్ష్మి నారాయణ, నిమ్మల మాధవి శ్రీనివాస్, గాడిపల్లి లావణ్య చరణ్, ఖలీల్, సల్వాది దిలీప్ లతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, తోట సుభాష్, గోనె శ్యామ్ రావు, కొన్ రెడ్డి మహేందర్ రెడ్డి, కాలసాని రాంమోహన్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ యాదవ్, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తథితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ సర్కార్

**- శాసనసభాపక్ష ఉప నేత ఉద్యమ నాయకుడు తన్నీరు హరీష్ రావు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** సిరుల గని సింగరేణి కంపెనీని కాంగ్రెస్ సర్కార్ భ్రష్టు పట్టిస్తుందని బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత ఉద్యమ నాయకుడు తన్నీరు హరీష్ రావు అన్నారు.

కొత్తగూడెం క్లబ్లో మంగళవారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరీష్ రావు మాట్లాడుతూ లాభాల్లో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నష్టాల్లోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అంతేకాకుండా కంపెనీని అవినీతిమయంగా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్దికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టడం జరిగిందని ఆరోపించారు. సింగరేణిని సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. సింగరేణిలో జరుగుతున్న స్కాంలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని కార్మికులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సింగరేణిని ఎంతో పరిరక్షించడం జరిగిందన్నారు. కంపెనీకి వచ్చిన లాభాల్లో నుంచి కార్మికులకు అధిక మొత్తంలో బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. డిపెండెంట్ ను పునరుద్ధరించి అనేకమందికి ఉద్యోగాలు ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్ కుమార్, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, రేగా కాంతారావు, దిండిగాల రాజేందర్, రాకేష్ రెడ్డి, రాజిరెడ్డి, కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో త్వరలో 15,982 పోస్టుల భర్తీ! – మీ జిల్లాలో ఎన్ని ఖాళీలున్నాయో చెక్ చేసుకోండి

**మహబూబ్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధమైంది. భారీ సంఖ్యలో 15,982 పోస్టులను సర్కారు భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని ఐసీడీఎస్(ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్?మెంట్ సర్వీసెస్) ప్రాజెక్టుల వారీగా ఖాళీలు గుర్తించిన శిశు సంక్షేమ శాఖ, భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తోంది. ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో టీచర్ పోస్టులు, మహబూబ్‌నగర్‌లోని 4 ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో టీచర్లు, సహాయకులు కలిపి 177 పోస్టులకు ఆయా జిల్లా కలెక్టర్లు ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేశారు. అన్ని జిల్లాల్లో ఇదే తరహాలో వేర్వేరుగా ప్రకటనలు ఇచ్చి ఉద్యోగాలనుభర్తీ చేయనున్నారు.ఇంటర్మీడియట్ తప్పనిసరి : 'సాక్ష్యం' అంగన్‌వాడీ నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ టీచర్, సహాయకుల పోస్టుల భర్తీకి ఇంటర్మీడియట్ (10ం2) విద్యార్హతను రాష్ట్ర ప్రభుత్వం ఈసారి తప్పనిసరి చేసింది. అలాగే పోస్టుల భర్తీలో ఈసారి కొత్తగా ఇంటర్వ్యూ విధానాన్ని తీసుకువచ్చింది. ఈ మేరకు అంగన్‌వాడీ పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం ఇటీవల అనుమతిని ఇచ్చింది.కొత్తగా ఇంటర్వ్యూ విధానం : తాజాగా ఎంపిక విధానంలో ఇంటర్వ్యూకు అనుమతిస్తూ జీవో




నంబరు 04, మార్కుల వెయిటేజీ ఖరారు చేస్తూ జీవో నంబరు 06ను సైతం జారీ చేసింది. ఆ ప్రకారం మల్టీజోన్–1(ఉత్తర తెలంగాణ) పరిధిలోని మొత్తం 20,584 అంగన్‌వాడీ సెంటర్లలో 1,853 టీచర్లు, 7,737 సహాయకుల పోస్టులు కలిపి మొత్తం 9,590 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. మల్టీ జోన్–2 (దక్షిణ తెలంగాణ) పరిధిలో 15,197 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1247 టీచర్లు, 5145 సహాయకులు కలిపి 6,392 ఖాళీలను గుర్తించారు.సుదీర్ఘ అధ్యయనం అనంతరం భర్తీకి గ్రీన్ సిగ్నల్ : వాస్తవంగా ఈ అంగన్‌వాడీ టీచర్, సహాయకుల పోస్టులు భర్తీ చేయాలని ఏడాదిన్నర క్రితమే సర్కారు నిర్ణయించింది. నియామక విధానం, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న సర్వీసు నిబంధనలు, తదితర అంశాలపై సర్వే చేసి నియామక విధానాన్ని ఇటీవల ఖరారు చేసింది.అర్హతలు ఏం కావాలంటే?అంగన్‌వాడీ పోస్టుకు దరఖాస్తు చేసే అభ్యర్థులు తెలంగాణలోని పట్టణాలు లేదా గ్రామాల్లో సంబంధిత వార్డులో స్థానికులై ఉండాలి.గిరిజన, ఆదివాసీ తండాలు, గూడేలు, ఆవాసాల్లో పోస్టులకు సంబంధిత ఆవాస ఎస్టీ మహిళలే అర్హులు. ఎస్సీ వాడల్లోని పోస్టులకు స్థానిక ఎస్సీ మహిళలే అర్హులుగా ఉంటారు.అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) మాత్రమే అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. ఇంటర్వ్యూకు 10 మార్కులను ప్రభుత్వం కేటాయించింది.టీచర్లు, సహాయకుల పోస్టులకు అప్లై చేసేందుకు ఇంటర్మీడియట్(10ం2) పాసై ఉండాలి. సహాయకుల పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అందుబాటులో లేనిపక్షంలో తదుపరి పదో తరగతి పాసైన వారిని పరిగణనలోకసహాయకుల పోస్టులకు అప్లై చేసేందుకు ి తీసుకోవాలని ఎంపిక నిబంధనల్లో ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది.ఎంపికలో మార్కులకు వెయిటేజీ కూడా ఉంటుంది. ఇంటర్‌లో వచ్చిన మార్కులకు 70 శాతం, వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ ఉంటుంది. ఇంటర్వ్యూలకు మార్కులుగా నిర్ణయించారు.


# పీఎంజే బంగారం షాపు దోపిడీ.. మరో ఇద్దరు దొంగలు అరెస్ట్

**కరీంనగర్, జూన్ 23:** నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడి కేసులో మరో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్య మణి, అదిల్ ఖాన్ అనే ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి పిస్తోల్, మ్యాగజైన్, బైక్‌తోపాటు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరి అరెస్ట్‌తో.. ఈ దోపిడి కేసులో అరెస్టయిన వారి సంఖ్య మూడు కి చేరింది. ఈ దోపిడిలో మొత్తం ఐదుగురు వ్యక్తులు పాల్గొన్నారు.ఈ బంగారం షాపు చోరీ సమయంలో సూర్యమణి అలియాస్ సనోజ్ కుమార్ కాల్పులు జరిపినట్లు పోలీసులు సీసీ టీవీ కెమెరాలలో గుర్తించారు. అదిల్ ఖాన్‌ను బిహార్ రాజధాని పాట్నా సమీపంలోని పుల్వారి షరీఫ్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బృందం అదుపులోకి తీసుకుంది. అక్కడి కోర్టులో ట్రాన్సిట్ వారెంట్ ద్వారా రెండు రోజుల్లో అతడిని కరీంనగర్ తీసుకు వస్తారని తెలుస్తోం ది. ఈ కేసులో ఇప్పటి వరకు నిందితుల తోపాటు ఈ దోపిడికి సహకరించిన ఎనిమిది మంది వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఏడాది మే 3వ తేదీన కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపులో భారీగా బంగారం చోరీ జరిగింది. బైక్‌లపై సాధారణ కస్టమర్లలాగా వచ్చిన ఐదుగురు



నిందితులు.. షాపులో క్షణాల్లో బీభత్సం సృష్టించారు. తుపాకులతో షాపులోని సిబ్బందిని బెదిరించడంతో పాటు.. వారిపై కాల్పులు జరిపారు. దీంతో పలువురు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందిఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతి ఇస్తామని పోలీసులు ప్రకటించారు. ఈ దోపిడి అనంతరం బంగారం షాపు పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ దోపిడి కేసులో చిక్కినవారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గాలింపు చర్యలు తీవ్రతరం చేశారు.


# నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అరెస్ట్




**హైదరాబాద్, జూన్ 23:** నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే మల్లారెడ్డిని అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో మంగళవారం) ఏసీబీ అధికారులు మల్లారెడ్డి నివాసంతో సహా బంధువులు, బినామీలకు చెందిన 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. సోదాల్లో 4 గృహాలు, కమర్షియల్ భవనం, 8 ఓపెన్ ప్లాట్లు సహా 10.23 ఎకరాల వ్యవసాయ భూమిని అధికారులు గుర్తించారు. 3.31 లక్షల రూపాయలు, 50 లక్షల రూపాయల బ్యాంక్ డిపాజిట్లను ఫ్రీజ్ చేశారు. భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న మూడు బ్యాంక్ లాకర్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు తేలిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు మల్లారెడ్డిని అరెస్ట్ చేశారు. ఆయనను నాంపల్లి కోర్టులో హాజరుపర్చనున్నా రు. కాగా, మూడు సంవత్సరాల క్రితం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా మల్లారెడ్డి విధుల్లో చేరారు. ఇటీవల ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయ్యింది. దీంతో తెల్లవారుజామునే ప్రత్యేక బృందాలు నిజామాబాద్ చేరుకుని.. అక్కడి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు.

# సింగరేణిలో 'గుర్తింపు' గుబులు షెడ్యూల్ ప్రకారం మూడు మాసాలే గడువు

**గోదావరిఖని(కరీంనగర్):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల గుబు లు మొదలైంది. ప్రతి ఎన్నికల సందర్భంలో కార్మిక సంఘాల పదవీకాలం అంశం వివాదాస్పదంగానే మారుతోంది. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించే లేబర్ కమిషనర్ అధికారులు ఎన్నికల కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించారు. కానీ మరోసారి ఎన్నికలు జరిగేసరికి నాలుగు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల వరకు గెలిచిన సంఘం గుర్తింపు సంఘంగానే ఉంటుంది. ఎన్నిక లు జరిగిన రెండేళ్ల తరువాతసింగరేణిలో ప్రతిపక్ష కార్మిక సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని డిమాం డ్ చేస్తాయి. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైంది. రెండేళ్ల కాలపరిమితితో2023 డిసెంబర్‌లో రెండేళ్ల కాలపరిమితితో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా విజయం సాధించింది. దీని ప్రకారం 2025 డిసెంబరులోనే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగాల్సి ఉంది.కానీ 2023 ఎన్ని కల ఫలితాల వెల్లడి తరువాత తొమ్మిది మాసాలకు 2024 సెప్టెంబర్‌లో ఏఐటీయూసీకి అధికారికంగా లేబర్ కమిషనర్ గుర్తింపు సం ఘంగా పత్రం ఇచ్చిం ది. ఏఐటీయూసీ తమను గుర్తింపు సంఘం గా గుర్తించింది సెప్టెంబరు 2024 అయినందున ఈ యేడాది



సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా ఉండాలనేది వాదన. దీంతో పాటు గతంలో టీబీజీకేఎస్ రెండుసార్లు విజయం సాధించి ఒకసారి నాలుగేళ్లు, మరో సారి ఆరేళ్ల గుర్తింపు సంఘంగా కొనసాగిందని, తాము 2028 సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా కొనసాగుతామని ఏఐటీయూసీ పేర్కొంటోంది. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా గెలిచింది. ఐదు ఏరియాల్లో ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘంగా నిలుబడడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఎక్కువ ఓట్లు సాధించింది.ఆరు ఏరియాల్లో తాము విజయం సాధించాము కనుక తమకే గుర్తింపు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ లేబర్ కమిషన్‌తో పాటు అటు సింగరేణి యాజ మాన్యంపై ఒత్తిడి తెచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఐఎన్‌టీయూసీ వాదనను యాజమాన్యం కాదన లేని పరిస్థితి ఏర్పడింది. ఈ వివాదంలో గుర్తింపు పత్రం ఏఐటీయూసీకి దక్కడానికి తొమ్మిది మాసాల ఆలస్యం జరి గింది. ఈయేడు సెప్టెంబరుతో ముగియనుం డడంతో సింగరేణిలో ఎన్నికలు జరుగుతాయనే చర్చ మొదలై ంది. షెడ్యూల్ ప్రకారం మరో మూడు మాసాల్లో ఎన్నికలు జరుగాల్సి ఉంది. గుర్తింపు ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యంసింగరేణిపై రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృ తమైంది. ప్రతి రాజకీయ పార్టీకి సింగరే ణిలో అనుబంధ కార్మిక సంఘం ఉండ డంతో గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రాధాన్యం సంతరించుకున్నది. సరాసరిగా 11 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పరోక్షంగా ఉత్తర తెలంగాణలోని సుమారు 25 నుంచి 30 అసెంబ్లీ సెగ్మెంట్లను ప్రభావితం చేసే కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజల మనోభావాలను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ద్వారా వెల్లడవుతాయి. ఈ నేపథ్యంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకమయ్యాయి. 40వేల కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉండడంతో ఈ ఎన్ని కలను మినీ అసెంబ్లీ ఎన్నికలుగా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. అయితే సింగరేణిలో షెడ్యూల్ ప్రకారం మరో మూడు నాలుగు మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తారా, వాయిదా వేస్తూ సాగదీస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.సింగరేణి ఎన్నికల విషయంలో ఎన్నికల నిర్వహణకు లేబర్ కమిషనర్ ముందుకు వచ్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎన్ని కల నిర్వహణకు సంసిద్ధతను ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల నిర్వహణలో ప్రభు త్వ విభాగాల సిబ్బంది పాల్గొనాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణపై సానుకూలత వ్యక్తం చేయాల్సి అవసరం ఉంది. ఇప్పుడు సింగరేణిలో నెలకొన్న పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం సాను కూలంగా స్పందించే పరిస్థితి లేదు. బొగ్గు ఎన్నికలు నిర్వహించేందుకు అటు ప్రభుత్వం,కోల్‌బెల్ట్ ప్రాంతమంతా కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండడం కారణంగా ఐఎన్‌టీయూసీ సైతం ఎన్ని కలు జరిగితే బాగుండుననే సంకేతాలు ఇస్తున్నది. గత ఎన్నికల్లో ఆరు డివిజన్లలో గెలిచి గట్టి పోటీ ఇచ్చిన ఐఎన్‌టీ యూసీ ఎన్నికలు వస్తే తమదే విజయమని భావిస్తున్నది.

# ఎన్నికలు


**హైదరబాద్ :** సర్–2026(ప్రత్యేక సమగ్ర సవరణ) జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబు తున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుద రదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి (డీఈవో), జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. సర్వే షెడ్యూలును వివరించేందుకు ఆర్వీ కర్ణన్ సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు సందేహాలకు ఆర్వీ కర్ణన్ సమాధానం ఇచ్చారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుందని చెప్పారు. ముసాయిదాలోని



ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.గుర్తింపు కార్డుల అవసరం లేదు : అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదని కర్ణన్ వివరించారు.జాబితాలో పేరు లేకుంటే : ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం–6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్–2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్?లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఇంగ్లీష్‌లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.ఓటరు సంతకం చేయాలి : ఎన్యుమరేషన్ పత్రంలో నింపిన వివరాలు సరైనవని తెలుపుతూ ఓటరు లేదా ఓటరు కుటుంబ సభ్యులు సంతకం చేయాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బందిని బీఎల్వోలుగా నియమించామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ తెలిపారు. వారు ప్రతి పత్రాన్ని పరిశీలించి అందులోని వివరాలను బీఎల్వో యాప్‌లో నమోదు చేస్తారన్న ఆయన బీఎల్వో అప్‌లోడ్ చేసే వివరాలను సహాయ ఈఆర్వో, ఈఆర్వోలు ఆమోదిస్తారు. వారికి ఏ మాత్రం అనుమానం వచ్చినా సదరు ఓటరుకు నోటీసు వెళ్తుందని. అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు అవసరమైన పత్రాన్ని ఇవ్వాలని చెప్పారు.సిబ్బంది నియామకం పూర్తి : సర్వే కోసం 15 మంది ఈఆర్వోలు, 93 మంది సహాయ ఈఆర్వోలు, 15 మంది రెవెన్యూ విభాగంలో డిప్యూటీ తహసీల్దార్లు, 408 మంది బీఎల్వో సూపర్‌వైజర్లు, 4,062 మంది బీఎల్వోలను నియమించి వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ 24న పూర్తవుతుందని తెలిపారు.

# హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. ప్లాస్టిక్ పరిశ్రమలో ఎగిసిపడుతున్న మంటలు

**హైదరాబాద్, జూన్ 23 :** హైదరాబాద్ పహా డీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో (మంగళవా రం) అగ్నిప్రమాదం జరిగింది. జల్‌పల్లి బాలా జీనగర్‌లో ఉన్న ఒక ప్లాస్టిక్ పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంత మంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన పరిశ్రమ ప్లాస్టిక్ వస్తువులకు సంబంధించింది కావడంతో, లోపల ఉన్న ముడిసరుకు కారణంగా మంటలు అత్యంత వేగంగా వ్యాపించాయి. పరిశ్రమ నుంచి పెద్దఎత్తున ఎగిసిపడుతున్న మంటలు, పొగలను చూసి స్థానికులు తీవ్ర భయాందో ళనకు గురయ్యారు.ప్రాణభయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమా దంపై సమాచారం అందిన వెంటనే పహాడీ షరీఫ్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తక్షణ మే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర




ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పోలీసుల చర్యలు.. అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతానికి ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రమాకాంత్ ఎన్‌కౌంటర్‌కు 30 ఏళ్లు

**నస్పూర్(మంచిర్యాల):** మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీలో జరిగిన ఎన్‌కౌం టర్‌కు నేటితో ముప్పైయేళ్లు పూర్త య్యాయి. 1996 జూన్ 23 ఆదివారం సింగరేణి కార్మికుల సెలవు దినం... కాలనీలోని డి–టైప్ క్వాటర్స్ ముందు వరుస లైన్ వద్దకు భారీగా చేరుకు న్న సాయుధ పోలీస్ బలగాలు... దీం తో అసలు ఏం జరుగుతుందో అర్థం ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో సికాస నేతలను పట్టుకునేం దుకు పోలీసులు గాలింపు ముమ్మరంగా సాగుతున్న సమయం అది. అలాంటి సమ యంలో సికాస నేత మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ రమాకాంత్ నస్పూర్ కాలనీలోని ఓ సింగరేణి క్వార్టర్‌లో ఆశ్రయం పొందినట్లు పోలీసులకు సమాచారం చేరింది.లొంగిపోవాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఒక్కసారిగా కాల్పుల శబ్ధ... ఇరువైపు లా హోరాహోరీగా కాల్పులు మొదలయ్యాయి. దాదాపు 12 గంటలకుపైగా కాల్పులు జరిగాయి. అనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఎన్‌కౌంటర్ ఇది... సమ్మిరెడ్డితో పాటు ఓ మహిళ, సీఐ, కానిస్టేబుల్ మృత్యువాత పడగా పలువురు పోలీసులు గాయాలకు గురైయ్యారు. ఈ సంఘటన జరిగి మంగళవారం నాటికి 30 ఏళ్లు గడిచాయి.

# ఒకే కుటుంబంలో నలుగురి అనుమానాస్పద మృతి

**నల్గొండజిల్లా:** అప్పటివరకు వారి విధులు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ కుటుంబం అనుమానాస్ప దంగా హత్యకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తు లు వారిని పదునైన ఆయుధంతో అతి కిరా తకంగా చంపేశారు. అయితే ఈ ఘటన నల్గొండజిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు మృతదేహాల్ని పోస్ట్?మార్టంకు పంపించారు. దీనిపై తదుపరి దర్యాప్తును కొనసాగిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి కథనం ఇదే!కుటుంబ నేపథ్యం : పోలీసులు



తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ కాలనీలో దంపతులు సుల్తాన్(45), హసీనా(38) నివసిస్తున్నారు. వీరికి ముజామిల్(20) అఫోర(14) ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుల్తాన్? ప్రకాశం బజార్?లో బ్యాగులు అమ్మే వ్యాపారం చేస్తున్నారు. హసీనా ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు. కుమార్తె అఫోర అదే పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. కుమారుడు ముజమిల్? ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. అయితే సుల్తాన్ మొదటి భార్య మరణించింది. ఆ తర్వాత హసీనాను రెండో పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడున్న ఇద్దరు మొదటి భార్య పిల్లలని స్థానికులు అంటున్నారు.దంపతులిద్దరీ మధ్య గతకొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. సుల్తాన్ మద్యం తాగి వచ్చి తరచూ గొడవ పడేవారని చెప్పారు. ఈ నేపథ్యంలో హసీనా ఈనెల 19 వరకు పాఠశాలకు వచ్చారని ఆ తర్వాత విధులకు హాజరుకాలేదని తెలిసింది. దీంతో పాఠశాల యాజమాన్యం ఓ వ్యక్తిని వారి ఇంటికి పంపించారు. అప్పుడు ఇంటికి గేటుకు తాళం వేసి ఉన్నట్లు అతను గ్రహించాడు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

# గొడ్డలి పార్టీ పాలనలో టూరిజం రంగం నిర్వీర్యం



**అమరావతి, జూన్ 23:** పర్యాటక ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఏపీ టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడించారు. కూటమి విధానాలతో పర్యాటక రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో టూరిజం రంగం నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదికను కూల్చేసి విధ్వంస పాలనకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. రోజుకు రూ.2 లక్షల ఆదాయం తెచ్చే రుషి కొండ పర్యాటక కేంద్రాన్ని ధ్వంసం చేశారని నూకసాని బాలాజీ చెప్పారు. రూ.500 కోట్లతో సొంత విలాసాల కోసం రుషికొండపై ప్యాలెస్ నిర్మించుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీరును ఈ సందర్భంగా ఎండగట్టారు. టూరిజంలో ఒక్క ఉద్యోగం కూడా గొడ్డలి పార్టీ హయంలో కల్పించలేదని అన్నారు. నేడు 1.22 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నామని వివరించారు. కేంద్రం తోడ్పాటుతో రూ.441 కోట్లు వెచ్చించి సూర్యలంక, గండికోట, అన్నవరం, సింహాచలం, బొర్రా గుహలు, అఖండ గోదావరి వంటి ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తున్నామని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పేర్కొన్నారు. బీచ్ టూరిజం అభివృద్ధిలో భాగంగా బీచ్ షాక్స్‌కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తరహాలో బీచ్ షాక్స్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు.

# సాయికృష్ణ కేసులో వేగం పెంచిన సిట్ కాటికాపరిని ప్రశ్నించిన అధికారులు



**మార్కాపురం:** సాయికృష్ణ అదృశ్యం కేసు దర్యాప్తులో సిట్ వేగం పెంచింది. కృష్ణలంకలోని సాయికృష్ణ ఇంటికి, కృష్ణలంక పోలీస్ స్టేషన్, శ్మశానవా టికకు వెళ్లి వివరాలు సేకరించింది. ఇప్పటి వరకు సాగిన విచారణకు సంబంధించి స్థానిక పోలీసుల నుంచి రికార్డులను స్వాధీనం చేసుకు న్నారు. సీసీటీవీ ఫుటేజీలపై ఆరా తీశారు. దర్యాప్తు వేగవంతం: సాయికృష్ణ అదృశ్యం కేసులో సిట్ సభ్యులైన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ సుధాకర్ దర్యాప్తు వేగవంతం చే శారు. సోమ వారం ఉదయం కృష్ణ లంకలోని సాయికృష్ణ నివాసానికి సిట్ బృందం వెళ్లింది. మధ్యాహ్నం 2 గంటల వరకు కుటుంబ సభ్యులను విచారించింది. సాయికృష్ణ తల్లి విజ యలక్ష్మి, మేనమామలు నాగేశ్వరరావు, నవం ంగ్, పిన్ని న్యాయవాది అయిన కనకదుర్గ వాంగ్మూలాలను నమోదు చేశారు.

సాయికృష్ణ కేసులో వేగం పెంచిన సిట్ – కాటికాపరిని ప్రశ్నించిన అధికారులు బూడిద కూడా లేకుండా చేశారు: సాయికృష్ణను మార్కాపురం నుంచి పోలీసులు విజయవాడకు తీసుకువచ్చారని, స్టేషన్‌లో చిత్రహింసలకు గురి చేసి చంపేశారని సిట్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిసింది. తర్వాత శవాన్ని దహనం చేసి, బూడిద కూడా లేకుండా చేశారని వివరించారు. అనంతరం సాయికృష్ణ మేనమామ నవరంగ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ మేరకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఈ కేసులో బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు చెప్పారు. ఆధారాల సేకరణ: సాయంత్రం 5 గంటలకు కృష్ణలంక స్టేషన్‌కు సిట్ బృందం చేరుకుంది. అక్కడే గంటన్నర పాటు ఎస్పీలు అస్మి, అమిత్ బర్దర్ పరిశీలించారు. రెండు అంతస్థుల్లోని అన్ని గదులు, మరుగుదొడ్లు, లాకప్‌లను చూశారు. క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ బృ ందంతో కలిసి ఆధారాల కోసం అన్వేషించారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. స్టేషన్‌లోని కొందరు సిబ్బందిని పిలిచి ప్రశ్నించారు. సాయి కృష్ణను ఎప్పుడు తెచ్చారు? స్టేషన్‌లో ఏం జరిగి ంది అన్న వాటి గురించి ప్రశ్నించి వివరాలు రాబట్టినట్లు సమాచారం. వీరి స్టేట్‌మెంట్లు, వేలిముద్రలను తీసుకున్నారు. అనంతరం ఈ బృందం కృష్ణలంకలోని స్వర్గపురికి చేరుకుంది. అక్కడి కంప్యూటర్‌లో ఆయా తేదీల్లో దహనం చేసిన మృతదేహాల వివరాలను పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ దహన వాటిక ఆపరేటర్‌ను విచారిం చిన అనంతరం కాటికాపరి శివను పిలిచి ప్రశ్నించారు. సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారు? పోలీసులు అనాథ శవాన్ని తీసుకొచ్చారా? అని సిబ్బందిని అడిగారు. విచారణ అనంతరం బయటికొచ్చి స్వర్గపురి రోడ్డులో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయో పరిశీలించారు. ఫుటేజీల గురించి ఆరా తీశారు.

# ‘బసవతారకం ఆసుపత్రి మాకు పునర్జన్మ ఇచ్చింది’



**హైదరాబాద్:** 25 ఏళ్లుగా క్యాన్సర్ బాధి తులకు విశేష సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి లక్షల ఖరీ దైన వైద్యాన్ని నిరుపేదలకు సైతం అం దుబాటులోకి తీసుకొచ్చింది. ఆసుపత్రిలో చికి త్స పొంది ప్రాణాంతక వ్యాధిని జయించిన వారు హైదరాబాద్?లో రజతోత్సవ వేడుకల్లో తమ అనుభవాలను పంచుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది తమకు పునర్జన్మ ప్రసాదించారంటూ కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఏటికేడు క్యాన్సర్ బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అందులోను పేద, మధ్య తరగతి వారు ఈ వ్యాధి బారిన పడితే కుటు ంబమంతా ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి. అలాంటి వ్యాధి సోకినప్పుడు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి తమకు అండగా నిలిచిందని పలువురు క్యాన్సర్ సర్వైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో రజతోత్సవ వేడుకల వేళ పలువురు క్యాన్సర్ విజేతలు ఆసుపత్రిలో అందిన వైద్యసేవలు, వైద్యులు చికిత్స అందించిన తీరును గుర్తు చేసుకున్నారు. అభిషేక్ అనే యువకుడు గొంతు క్యాన్సర్ బారిన పడిన సమయంలో బసవ తారకం ఆసుపత్రి తనకు పునర్జన్మ ఇచ్చి ందంటూ కృతజ్ఞతలు తెలిపారు. లుకేమియా బారిన పడిన రామంజనేయచౌదరి అతి తక్కువ ఖర్చుతో తనకు చికిత్స అందించడంతో పాటు బాలయ్య స్వయంగా తనతో మాట్లాడి ధైర్యాన్ని ఇచ్చారని వివరించారు. బ్లడ్ క్యాన్సర్ నుంచి కోలుకున్న అక్షయ, హాస్పిటల్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఆసుపత్రిలో వైద్యం అందించడం వల్లే తాము కొత్త జీవితం ప్రారంభించామని ఈ సంద ర్భంగా వారు చెప్పారు. “బసవతారకం ఆసుపత్రి మాకు పునర్జన్మ ఇచ్చింది. వైద్యులు, నర్సులు చాలా బాగా చూ సుకున్నారు. సామాన్యులకు అందు బాటులో ఉండే విధంగా తక్కువ ఖర్చు తో వైద్యం చేస్తున్నారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నాం.” క్యాన్సర్ సర్వైవర్లుక్యాన్సర్ వస్తే శారీరకంగా, మాన సికంగా కుంగిపోయి జీవితం అత్యంత కష్ట తరమవుతుందని అందరి అభిప్రాయం. కానీ బసవతారకం ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం తన జీవితాన్ని మార్చి ందన్నారు నర్తకి రమాదేవి. రజతోత్సవ వేడుకల్లో నృత్య ప్రదర్శన చేసి ఆమె ఆకట్టుకు న్నారు. డాక్టర్ సెంథిల్, డాక్టర్ సుబ్రహ్మ ణ్యేశ్వరరావు నింపిన ధైర్యం తనని త్వరగా కోలుకునేలా చేసిందని చెప్పారు. ఆపరేషన్ జరిగిన మూడు నెలల్లోనే తిరుమల తిరుపతిలో ప్రదర్శన ఇచ్చానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతపు రానికి చెందిన స్వప్న పదో తరగతిలో క్యాన్సర్ బారిన పడగా ఎలాంటి ఖర్చు లేకుండా చికిత్స అందించినట్లు చెప్పారు. క్యాన్సర్ వల్ల స్వరపే టిక కోల్పోయి లారేంజెక్టమీ సర్జరీ ద్వారా తిరిగి మాట్లాడుతున్న వారు రజతోత్సవ వేడుకల్లో జాతీయ గీతాలాపన చేసి స్ఫూర్తినిం పారు. “రోగం రావడం ఒక ఎత్తు. ఆ రోగాన్ని ట్రీట్ చేసే వాతావరణం మరో ఎత్తు. ఈ ఆసుపత్రికి వచ్చినప్పుడు డాక్టర్ సెంథిల్, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు నింపిన ధైర్యం నన్ను త్వరగా కోలుకునేలా చేసింది. ఆపరేషన్? జరిగిన మూడు నెలల్లోనే తిరుమల తిరుపతిలో ప్రదర్శన ఇచ్చాను.” – రమాదేవి, క్యాన్సర్ విజేత“నేను పదో తరగతి చదివేటప్పుడు బోన్ క్యాన్సర్ వచ్చింది. అనంతపురంలో ఆసుపత్రుల చుట్టూ తిరిగాను. అయినా వ్యాధి తగ్గలేదు. ఆ తర్వాత బసవతారకం ఆసుపత్రిలో చేరాక ఆపరేషన్ చేశారు. నేను ఇప్పుడు ఇలా ఉండడానికి కారణం బసవతారకం ఆసుపత్రే.”

# ప్రజా సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలి



**విశాఖపట్నం:** శాసనసభ పిటిషన్స్ కమిటీ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించినట్లు కమిటీ చైర్మన్ రఘు రామకృష్ణంరాజు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమర్పించిన పిటిషన్లపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు. ప్రతి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులను నేరుగా సమావేశానికి తీసుకువచ్చి వారి అభిప్రా యాలను తెలుసుకున్నామని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరిం చేందుకు కమిటీ కృషి చేస్తోందన్నారు. విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా పలు ప్రజా సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వివిధ అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు లాగా ఎమ్మెల్యేలు మరింత చొరవ చూపి సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని రఘురామ కృష్ణంరాజు కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో చర్చించిన సమస్య లను వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పరిష్క రించేలా చర్యలు చేపడతామని రఘురామ స్పష్టం చేశారు.

# పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు



**అమరావతి, జూన్ 23 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ సానా సతీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పెట్టిన సభ.. కాపు ఆత్మీయ సభ కాదని.. రాజకీయ నిరుద్యోగుల ఆర్తనాద సభ అని విమర్శించారు. (మంగళవారం) వెలగపూడిలోని సచివాల యంలో ఎంపీ సానా సతీశ్ మీడియాతో మాటా డారు. నేరస్థులకు కులం రంగుపులమొద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారని అన్నా రు. ఈ విషయాన్ని వక్రీకరించి జగన్ అండ్ కో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహి ంచారు. కాపులకు చంద్రబాబు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లని ఇచ్చారని.. జగన్ రెడ్డి తీసేశారని.. ఇప్పుడు వైసీపీ నేతలు ఈ విషయంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ సతీశ్ ఎద్దేవా చేశారు. కాపులపై జగన్‌కి నిజమైన ప్రేమ ఉందా..? అని ప్రశ్నించారు. కాకినాడ నడిబొడ్డులో కాపులకు రిజర్వేషన్లు ఇవ్వలేమని జగన్ రెడ్డి చెప్పలేదా..? అని నిలదీశారు. ప్రతి చిన్న విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శవం వద్దకు వెళ్తే ఏ కులమని అడిగి మరీ రాజకీయం చేస్తారని వ్యంగ్యంగా అన్నారు. జగన్ హయాంలో కోనసీమలో కాపులను అరెస్ట్ చేస్తే తోట త్రిమూర్తులు ఎక్కడ ఉన్నారని ఎంపీ సానా సతీశ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త పదవీ విరమణ వయసు పెంపు కేబినెట్ కీలక నిర్ణయాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసు కుంది. ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు వినిపించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసై టీలు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 సం వత్సరాలకు పెంచుతూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మంగళవారం రోజున సచి వాలయం వేదికగా సీఎం చంద్రబాబు నాయు డు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలి పింది. రూ.34 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనతో పాటు ప్రభుత్వ ఉద్యో గుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత ట్వీట్ చేశారు. ఉండవల్లిలో మౌలిక వసతులకు రూ.426 కోట్లు, జ్యుడీషియల్ అకాడమీకి రూ.130 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దాదాపు 80కి పైగా అజెండా అంశాలను ఆంధ్రప్రదేశ్ మంత్రివ ర్గం ఆమోదించినట్లు అనిత ట్వీట్ చేశారు. వీటితో పాటుగా ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 80కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అమరావతి అభివృద్ధి, పరిశ్రమలు, పర్యాటకం, డేటా సెంటర్లు. ఐటీ రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించి న రూ.34వేల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం అలాగే రాజధాని అమరావ తిలో కన్వెన్షన్ సెంటర్లు, ఫైవ్ స్టార్ హోటల్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలనే ప్రతిపాదనలకు కూడా ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు, అన్నవరం ప్రాంతాలలో పర్యాటక ప్రాజెక్టులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే వైఎస్సార్ కడప, అనంతపురం జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల కోసం భూముల కేటాయింపు నకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అమరావతి భూ సమీకరణ కోసం 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# ‘హెల్మెట్ ఆప్షన్ కాదు–అవసరం’ – వాహనదారులకు పోలీసుల ‘అభయం




**శ్రీకాకుళం జిల్లా :**
యాక్సిడెంట్ అంటే వాహనం రోడ్డుపై పడటం కాదు ఒక కుటుంబం మొత్తం రోడ్డున పడటం. ప్రమాదం ఎప్పుడు ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. అందుకే ప్రతి ప్రయా ణంలోనూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను భాగం చేసుకోవాలని సిక్కోలు పోలీసులు కోరుతున్నారు. స్టైల్ కోసం ప్రాణాలను పణంగా పెట్టకుండా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇల్లు చేరాలంటున్నారు. కేవలం సలహాలకే పరిమితం కాకుండా అభయం పేరుతో హెల్మెట్ బ్యాంకు లకూ రూపకల్పన చేశారు. ఇంతకీ ఏంటీ అభయం ఈ ఆలోచన ఉద్దేశమేంటి? అనే మరిన్ని వివరాల గురించి ఈ కథనంలో తెలుసు కుందాం. బైకర్లలో మార్పు: అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందంటున్నారు శ్రీకాకుళం జిల్లా పోలీసులు. హెల్మెట్? బైక్ నడిపే వ్యక్తికి మాత్రమే కాకుండా ఆయన కుటుంబానికీ రక్షణ కల్పిస్తుందని అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ఆప్షన్ కాదు, అవసరమని అది ధరిస్తే లైఫ్ నాటౌట్ అని లేకుంటే రనౌట్ అవుతారని వాహనదారులకు వివరిస్తున్నారు. ఇంత చెబుతున్నా హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి నిర్లక్ష్యంగా వచ్చే బైకర్లలో మార్పు తెచ్చేలా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. తాత్కాలికంగా హెల్మెట్ అందించే ఉద్దేశంతో ‘అభయం’ పేరుతో హెల్మెట్ బ్యాంకులు ఏర్పాటు చేశారు. అభయం యాప్?: రోడ్డు మీద శిరస్త్రాణం లేకుండా ఎవరైనా కనిపిస్తే వారికి బ్యాంక్ నుంచి తాత్కాలికంగా హెల్మెట్ అందజేస్తారు. లేదా ఏ కారణంతోనైనా హెల్మెట్ లేకుండా బయటకు వస్తే బైకర్లే స్వచ్ఛందంగా హెల్మెట్ తీసుకోవచ్చు. వీరి వివరాలను అభయం అనే ప్రత్యేక యాప్?లో నమోదు చేస్తారు. బ్యాంక్?లో హెల్మెట్ తీసుకున్న వాళ్లు 48 గంటల్లోపు వారి హెల్మెట్ చూపించి పోలీసులు ఇచ్చిన హెల్మెట్‌ను డిపాజిట్ చేసేలా ఎస్పీ మహేశ్వరరెడ్డి రూపకల్పన చేశారు. ఈ వినూత్న ఆలోచనను ఇటీవల నరసన్నపేట పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రశంసించారు. శ్రీకాకుళంలో హెల్మెట్ బ్యాంక్? లను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్?తో కలిసి ఎస్పీ మహేశ్వరరెడ్డి ఏప్రిల్ 25న ప్రారంభించారు. ఇప్పటి వరకు సుమారు 3 వేల మంది ఈ సేవలను ఉపయోగించుకున్నారని పోలీసులు తెలిపారు. అభయం హెల్మెట్ బ్యాంకులతో శిరస్త్రాణాలు ధరించే వారి సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.’ఇంతకుముందు హెల్మెట్? పెట్టుకునే వారి సంఖ్య చాలా తక్కువగా ఉండేది. అభయం పేరుతో హెల్మెట్ బ్యాంకులు వచ్చిన తర్వాత హెల్మెట్? ధరించే వారి సంఖ్య 40 శాతానికి పెరిగింది. శ్రీకాకుళం జిల్లా కొన్ని ప్రాంతాల్లో ఆ బ్యాంకులు అందుబాటులోకి తెచ్చాం.’ –రామారావు, ట్రాఫిక్ సీఐ62 శాతం మంది మృతి: హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ వినియోగం పెంచేలా పోలీసులు చేస్తున్న వినూత్న ప్రయోగంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో బైక్ ప్రమాదాల్లో 62 శాతం మంది హెల్మెట్ లేకపోవడంతోనే మృతి చెందుతున్నారని ఎస్పీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించేలా చేసి ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. జిల్లాలోని పట్టణ ప్రదేశాల్లో ఇవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బైకర్లకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# టూరిస్ట్ బస్సుల యజమానులకు గుడ్‌న్యూస్.. పన్ను తగ్గిస్తూ క్యాబినెట్ నిర్ణయం



**అమరావతి, జూన్ 23:** రాష్ట్రంలో పర్యాటక, రవాణా రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో టూరిస్ట్ బస్సుల నిర్వహణ భారాన్ని తగ్గించేలా.. పన్నుల తగ్గింపునకు రాష్ట్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవ, వాహన యజమానుల సుదీర్ఘ విజ్ఞప్తుల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ప్రకటించి ంది. దీని ప్రకారం.. ‘అఖిల భారత పర్యాటక పర్మిట్’ కలిగిన టూరిస్ట్ బస్సులకు ప్రతి సీటుపై విధించే త్రైమాసిక పన్నును రికార్డు స్థాయిలో తగ్గించారు. ఇప్పటివరకు ఉన్న రూ. 4,000 పన్నును రూ. 2,500కు తగ్గిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గతంలో భారీగా ఉన్న పన్నుల భారం కారణంగా ఏపీకి చెందిన పలువురు బస్సు ఆపరేటర్లు తమ వాహనాలను పొరుగు రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తాజా పన్ను తగ్గింపుతో ఆయా రాష్ట్రాలకు వెళ్లిన బస్సుల రిజిస్ట్రేషన్లు తిరిగి ఏపీకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. తద్వారా రాష్ట్ర రవాణా రంగానికి కొత్త ఊపు రావడమే కాకుండా, పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించనుంది. వాహన యజమానులపై పన్ను భారం గణనీయంగా తగ్గినప్పటికీ.. రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెరగు తుంది. అలానే రవాణా శాఖకు వాహనాలపై మెరుగైన పర్యవేక్షణకు అవకాశం లభిస్తుంది. క్యాబినెట్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రవాణా రంగ సంక్షేమానికి, ఆపరేటర్ల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు ఈ నిర్ణయమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాకుండా, టూరిస్ట్ బస్సుల భద్రత, ఫిట్‌నెస్ పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని మంత్రి రాంప్రసాద్ స్పష్టం చేశారు.